"పెళ్లి చేసి చూడు"

నిర్మాతలు: విజయా ప్రొడక్షన్స్.

దర్శకుడు: ప్రసాద్

కథ: చక్రపాణి

పాటలు: పింగళి నాగేంద్రరావు, ఊటుకూరి సత్యనారాయణ

సంగీతం: ఘంటసాల

తారాగణం:

జి. వరలక్ష్మి, సావిత్రి, యన్. టి. రామారావు, యస్. వి. రంగారావు, జోగారావు, దొరస్వామి, డా॥ శివరామకృష్ణయ్య మొదలైనవారు.

సంఘాన్ని పట్టి పీడిస్తున్న దురాచారాలలో కట్నాల పద్ధతిని దుయ్యబట్టుతూ చక్కని వినోదం కలిగిస్తుంది విజయావారి చిత్రం 'పెళ్లిచేసిచూడు.' పదహారు పాటలతో మూడుగంటలకు పైగా నడిచే ఈచిత్రాన్ని విసుగులేకుండా చూడవచ్చు. పాటలలో పింగళివారి ప్రత్యేకత, పాత్ర చిత్రణలో చక్రపాణిగారి కౌశలం, కథా చిత్రణలో ప్రసాద్ గారి విశిష్టత ఈ చిత్రంలో స్పష్టంగా గోచరిస్తాయి. కథనిగాని చిత్రాన్నిగాని అంతగా పొగిడించడం అనవసరమైనప్పటికీ విసుగుమాత్రం కలగదు.

ఈ చిత్రంలో వినోదానికీ మిగతా చిత్రాలలో హాస్యానికీ వ్యత్యాసం ఉంది. మిగతా చిత్రాలలో కథకు సంబంధం లేకుండా ప్రత్యేకం హాస్యంకోసం పాత్రల్ని అనవసర సన్నివేశాల్ని సృష్టిస్తున్నారు. ఈ చిత్రంలో ఆయా వ్యక్తుల మాట తీరునుబట్టి, వారి గుణగణాలనుబట్టి, సన్నివేశాలనుబట్టి సాధించిన వ్యంగ్య, హాస్యం కథకి ప్రత్యక్షంగా సంబంధించినవే కాని కృత్రిమంగా అతికినవి కావు. అది ఈ చిత్రంలో ప్రత్యేకత. అయితే కథలో తీసుకున్న కట్నాల సమస్య సమాజంలోని అనర్థం, సున్నితమైన హాస్యమూ కూడా ఆయా సన్నివేశాలలో ప్రవేశ పెట



విజయావారి "పెళ్లిచేసిచూడు"లో ఎన్. టి. రామారావు, జి. వరలక్ష్మి.

బడిన ఫార్సుల ఎద్దడికి తట్టుకోలేక మరుగున పడిపోవచ్చును.

(అక్కడక్కడ గోవిందయ్య దంపతుల వికవికలు, చిట్టె పేచీలూ మొదలైనవి తొత్తిగా వెకిలిగా కనపడతాయి)

ఆయా వ్యక్తుల గుణగణాలను అలవాట్లను బట్టి పాత్రల చిత్రణలో తెచ్చిన సున్నితమైన హాస్యమూ వ్యంగ్యమూ, సన్నివేశాలలో ఫార్సుగా మారిపోయాయి. అయితే ఈ ఫార్సువల్ల పాత్రా చిత్రానికి అంతగా భంగం కలగలేదు. కథలో సన్నివేశాలు వాస్తవికతకు దూరమైనప్పటికీ వ్యక్తులను మాత్రం అందరికీ అర్థమయే పద్ధతిలో సానుభూతితో చిత్రించారు. ఒక విధంగా పాత్ర చిత్రణ ఈ చిత్రానికి జీవమని చెప్పాలి.

చిన్న పిల్లల నాటకాలు, స్వప్నదృశ్యంలోని వ్యంగ్యం, అక్కడా అక్కడా చిత్రించబడిన కరుణ జనింపచేసే దృశ్యాలూ, రాజు అమాయకత్వం, అపకారమెరగని వియ్యన్న భేషజాలూ, నవభావాలతో నవజీవనం కోసం అందరి సుఖమూ కనిపెడుతూ చల్లగా కాలం గడిపే రమణ చలాకీ స్వభావం మొదలైనవి ప్రేక్షకుల్ని రంజింప చెయ్యగలవు.

కథాంశం: చెల్లెలు అమ్మడు (జి. వరలక్ష్మి) పెళ్లి చేస్తేగాని పెళ్లి చేసుకోనని శపథం పట్టి శిష్యుడు సింహాద్రి (మాస్టర్ కుందు)తో సహా దేశంమీద బయలుదేరిన అన్న ఎక్స్ ఎలిమెంటరీ స్కూల్ హెడ్‌మాస్టర్ రాజు (జోగారావు) పెళ్ళి వెళ్ళి, ఆస్తంతా అతిథి సత్కారంకోసం తగ

అంజలీవారి 'పరదేశి'లో తార (వసంత), ఆనంద్ (గణేశన్)





పీపుల్స్‌వారి 'పల్లెటూరు'లో

పెద్దరైతు సాంబయ్య (కోడూరు అచ్యుయ్య)ను మరొకరైతు (డిస్ట్రిబ్యూటర్ వెంకయ్య) "అమ్మాయి" పెళ్లిగురించి అడుగుతున్నాడు.



భరణీవారి 'ప్రేమ' లో పరశురామ్ (ముక్కామల) మోహిని (రేలంగి). బెదిరిస్తున్నాడు.

చేసిన ఎక్స్ జిల్లా బోర్డ్ మెంబర్, పంచాయతీ బోర్డ్ ప్రెసిడెంట్ భూపాటి వియ్యన్న (రంగారావు) బలవంతిపు పత్తారంలో చిక్కుకుంటారు. దొరికిన పిల్లని వొదిలి పెట్టకుండా కూతురు సావిత్రిని (సావిత్రి) రాజుకిచ్చి పెళ్ళిచేస్తారు వియ్యన్న, తరవాత గడ్డిపాడులో వెంకటపతిగారి (డా॥ శివరామకృష్ణయ్య) కొడుకు రమణ (రామారావు), సంబంధాన్ని పదిహేను వేల కట్నంతో అమ్మడికి నిశ్చయించి వియ్యన్న తాంబూలాలు పుచ్చుకుంటారు. కాని పది తాకట్లు పెట్టిన ధవంతి తప్ప పైనచిల్లిగవ్వ ఆస్తి మిగలని వియ్యన్న గుట్టు కాస్తా పెళ్ళిలో బయటపెట్టి మేనరికం తోసి పుచ్చిన రాజు మీద మేనమామ గోవిందయ్య (గౌరస్వామి) మీద పగ తీర్చుకుంటారు. తాళి గట్టిన తరవాత కూడా కోడల్ని వొదిలేసి కొడుకుని తీసుకుపోయి రెండో పెళ్ళి చెయ్యడానికి సిద్ధపడతాడు వెంకటపతి. కాని తండ్రిని మభ్యపుచ్చి రమణ అత్తవారింటికి వెళ్ళి అమ్మణ్ణి తీసుకుని పట్నం వెడతాడు. గోవిందయ్య కూతురు చిట్టిని రమణకిచ్చి పెళ్ళి చెయ్యడానికి ప్రయత్నిస్తాడు. ఇది గ్రహించి చిట్టి వియ్యన్న




యువావారి 'టింగ్ రంగా'లో
యస్. వరలక్ష్మి, కోటేశ్వరరావు, తిలకం, సరళ.

సమతుంలో భావభీమన్న రెండుని తెలుగు మంత్రాలతో పెళ్లి చేసుకుంటుంది. అయినా గోవిందయ్య కూతుర్ని బలవంతాన రమణకిచ్చి పెళ్ళి చెయ్యాలనుకుంటాడు. రెండో పెళ్ళి తప్పించుకోడానికి రమణ పిచ్చెక్కినట్లు నటిస్తాడు, రాజు డాక్టరు వేషం అమ్మడు పర్సు వేషం వేసుకుని కొంతకాలం వెంకటపతిని మోసగించినా చివరికి గోవిందయ్య గుట్టు బయట పెడతాడు. చివరికి రెండో పెళ్ళికి నిరాకరించి ఆ స్త్రీవాదులుకోడానికి రమణ సిద్ధపడతాడు. చిట్టికి భీమన్నకి పెళ్ళయిందని తెలుసుకుని వెంకటపతి మన మణ్ని తనకిచ్చే షరతుమీద అమ్మణ్ణి రమణ ఏలుకోడాని కొప్పుకుంటాడు.

అప్పుడప్పుడు తటస్థపడే చిత్రమైన వ్యక్తులుగా కనపడతారు విద్యున్న, రాజు, గోవిందయ్య వంటివాళ్లు. రంగారావు, జోగారావు, దొరస్వామి, డా॥ శివరామకృష్ణయ్య మొదలైనవారు చిత్రమైన వ్యక్తిత్వాలను నేర్పుతో నిరూపించారు. ★

శుభోదయావారి 'ఆదర్శం'లో రేవతి, జగ్గయ్య.





ఆర్. పద్మనాభన్ వారి 'రాజేశ్వరి' లో ఒకదృశ్యం.